


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

గురువారం| 27 నవంబరు 2025

పేజీలు 8


## కర్నూలు జిల్లాలో క్రీడల అభివృద్ధికి

# సహకారం అందించండి

- కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్
- కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్



కేంద్ర క్రీడాశాఖ మంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న మంత్రి టీజీ.భరత్



కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్‌తో మంత్రి టీజీ.భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** క్రీడల్లో కర్నూలు జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. దిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు జిల్లాకు సంబంధించి క్రీడల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఆయన చర్చించారు. రాయలసీమకు ప్రధాన ప్రాంతీయ కేంద్రంగా మరియు ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక మరియు విద్యా కేంద్రంగా ఉన్న కర్నూలు, క్రీడా నైపుణ్య సమూహంగా మారడానికి బలమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు. ఖేలో ఇండియా కింద కర్నూలు జిల్లాలో స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం రూ.45.16 కోట్ల విలువైన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయనకు వివరాలు ఇచ్చారు. ఇండోర్ స్పోర్ట్స్ హాల్స్, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, ఫుట్‌బాల్ టర్ఫ్, స్క్వాష్ కోర్ట్ అవసరమని కేంద్ర మంత్రిని కోరారు. ఈ సౌకర్యాలు యువ ప్రతిభను పెంపొందించడమే కాకుండా, స్థానిక ఉద్యోగాలను సృష్టిస్తాయని, యువతకు బలమైన క్రీడా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తాయన్నారు. వీటన్నింటిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

మిగతా 2లో

## మూలనపడ్డ

# చెత్త సంపద తయారీ కేంద్రం



మూలానపడ్డ చెత్త సేకరణ సంపద తయారీ కేంద్రం

- కానరాని ఆటోలు,రిక్షాలు
- ప్రభుత్వ సొమ్ము వృధా
- గాలికొదిలేసిన సర్పంచ్,కార్యదర్శి
- కన్నెత్తి చూడని డిప్యూటీ ఎంపిడిఓ
- జిల్లా అధికారుల పర్యవేక్షణ కరువు..

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్నహాల్తి గ్రామంలో నిర్మించిన చెత్త సంపద తయారీ కేంద్రం మూలాన పడిపోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో స్వచ్ఛభారత్ సంకల్ప దీక్షతో ప్రతి పంచాయతీలో చెత్త సేకరణ సంపద తయారీ కేంద్రాన్ని లక్షలు వెచ్చించి ఏర్పాటు చేశారు. బాధ్యతాయుతంగా ఉండాల్సిన ఆ గ్రామ సర్పంచ్, కార్యదర్శి ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో ఆ కేంద్రం

మిగతా 2లో

## పత్తి రైతులకు లబ్ధి చేకూరేలా

# వ్యవహరించాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్
- సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



మిల్లులో పత్తిని పరిశీలిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్

2లో

## అందరి సహకారంతో

# కాన్వకేషన్ విజయవంతం

-ఆర్‌యూ ఉప కులపతి వెంకట బసవరావు




మాట్లాడుతున్న ఉప కులపతి వెంకట బసవరావు

2లో

## విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలు,ప్రజాస్వామ్య

# అవగాహన కల్పించాలి

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ రాజకుమారి

2లో

# ప్రకృతి వ్యవసాయంలో ఉయ్యాలవాడ మహిళా రైతు ఆదర్శం

- ప్రకృతి వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు
- రైతులు రెండు,మూడు రకాల పంటలను సాగు చేయాలి
- ఉయ్యాలవాడలో రైతన్న మీ కోసంలో పంచ సూత్రాలను వివరించిన కలెక్టర్
- టమోటా పంటను పరిశీలించిన కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ప్రకృతి వ్యవసాయంలో మండలంలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన మహిళా రైతు రాజకుమారి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి అన్నారు. బుధవారం మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రాజకుమారి పొలాన్ని కలెక్టర్ పరిశీలించి మొక్కజొన్న రైతులతో ముఖాముఖీగా మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు రాజకుమారి పొలాన్ని పరిశీలిస్తూ ఎన్ని ఎకరాల్లో పంటను సాగు చేశారు, ఏఏ పంటలను పండిస్తున్నారు, పెట్టుబడి ఎంత అని ఆరాతీశారు. రైతు 70సెంట్ల భూమిని కౌలుకు తీసుకుని ప్రకృతి వ్యవసాయం కింద పంటలను పండిస్తున్నానని ముందుగా భీజామృతంతో విత్తన శుద్ది చేసుకుని జూలై నెలలో ప్రధాన పండుగ కందులు వేశానని, అంతర పంటలుగా అలసందులు, సజ్జలు, గోరుచిక్కుడు, గోంగూర, మినుములు, తోటకూరు, చుక్కకూర, పాలకూర వేశానని, నాలుగు నెలలకు గోరుచిక్కుడు, అలసందలు, సజ్జలు, మినుములు, ఆకుకూరలు పంటలు దిగుబడికి వచ్చాయని గోరుచిక్కుడుకు ఎక్కువ డిమాండ్ ఉందని తెలిపారు. తను వేసిన పంటలు, పంట దిగుబడులు,

మిగతా 2లో



మహిళా రైతు పంటను పరిశీలిస్తున్న కలెక్టర్ డా.ఏ సిరి

సూర్య www.suryaa.com



# కర్నూలు జిల్లాలో క్రీడల అభివృద్ధికి సహకారం అందించండి

(మొదటి పేజీ తరువాయి)

కర్నూలు జిల్లాను క్రీడల పరంగా అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తాను కృషి చేసినట్లు చెప్పారు. జిల్లా నుండి క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అన్ని విధాల సహకారం అందిస్తానని చెప్పారు.

**కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్ ను కలిసిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్ :** ఢీల్లీలో కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కలిశారు. ఆంధ్రప్రదేశ్ ఆహార ప్రాసెసింగ్ వృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై ఆయన కేంద్ర మంత్రితో చర్చించారు. ఇంటిగ్రేటెడ్ టమాటో వాల్యూ చైన్ ప్రాజెక్టను వేగవంతం చేయడానికి మరియు రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్.పి.ఓలకు మద్దతు ఇవ్వడానికి పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. పీఎం- ఎఫ్.ఎం.ఈ పథకం కింద స్టార్టప్‌లు మరియు సూక్ష్మ వ్యవస్థాపకులను శక్తివంతం చేయడానికి తిరుపతి, బాపట్ల, లామ్ మరియు పులివెందులలో మిగిలిన ఇంక్యుబేషన్ సెంటర్లకు ఆమోదం కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని రైతులకు ప్రయోజనం చేకూర్చడానికి, పంటకోత తర్వాత నష్టాలను తగ్గించడానికి మరియు గ్రామీణ జీవనోపాధిని సృష్టించడానికి ఆహార ప్రాసెసింగ్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఈ విషయాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు టీజీ భరత్ పేర్కొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంలో ఉయ్యాలవాడ మహిళా రైతు ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)



రైతన్న మీకోసం కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్

లాభం గురించి రైతు రాజకుమారి కలెక్టర్‌కు వివరించారు. ప్రకృతి వ్యవసాయంతో పంటను ఉత్పత్తి చేసి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రజలకు అందించడమే కాకుండ తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధిస్తున్న రైతును కలెక్టర్ అభినందించారు. ప్రకృతి దవణాలతో నేల పోషక తరవుతూ జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ సిద్ధాంతాలను అమలు చేస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు. రైతుల ఆదాయం పెరగడానికి ఎంతో ఉపయోగకరమైన రైతులు పండించిన పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని, పశువులు, మేకలు, గొర్రెరలు పెంచుకొని అదనపు ఆదాయాన్ని పొంది ఆర్థిక అభివృద్ధి సాధించాలని రైతులకు కలెక్టర్ సూచించారు. అనంతరం మొక్కజొన్న రైతులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడుతూ మొత్తం ఎంత ఉందని కలెక్టర్ డిజిటల్ మైచరేజర్ మీటర్ ద్వారా వెరిఫై చేశారు. పంటను బాగా ఆరబెట్టుకోవాలని రైతులకు సూచించారు. మొక్కజొన్నను పౌల్ట్రీ బేవరేజెస్ బిస్కెట్ల తయారీకి ఉపయోగిస్తారని అందుకు సంబంధించిన వివరాలను సేకరించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. తదనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి పంచాయతీ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ రైతులతో సమావేశంలో పాల్గొని సిఎం సందేశాన్ని రైతులకు అందించి రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులు తెలిపిన సమస్యలను అగ్రికల్చర్ అసిస్టెంట్లు నమోదు చేస్తారని వాటిని విపులంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి



ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్

కరపత్రాలను అందచేశారు. ముందుగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పీఠికను చదివి పౌరులతో ప్రతిజ్ఞ చేయించి రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఉప్పలపాడు గ్రామంలో టమోటా పంటను పరిశీలించి సాగు వివరాలు తెలుసుకున్నారు. ఒకే పంట కాకుండ పంట మార్పిడి చేసుకోవాలని రైతులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజా, కృష్ణారెడ్డి, నాచురల్ ఫార్మింగ్ అధికారి మాధురి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి హేమంత్ కుమార్, తహశీల్దార్ విద్యాసాగర్, ఎంపిడిఓ నాగ అనసూయ, ఏఓ మధుమతి, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు లబ్ధి చేకూరేలా వ్యవహరించాలి

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** పత్తి రైతులకు లబ్ధి చేకూరేలా వ్యవహరించి పత్తి కొనుగోళ్ళు జరపాలి' అని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. బుధవారం ఆదోని పత్తి మిల్లులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు జరుగుతున్న విధానాన్ని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్‌పరిశీలించారు.రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పత్తి రైతుల పంటలను సీసీఐ వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని కోరారు. ఈ ఏడాది రైతులు అకాల వర్షాల కారణంగా దాదాపు అన్ని పంటలు తీవ్రంగా నష్టపోయారని అందులో పత్తి కూడా ఉందన్నారు. జిన్నింగ్ మిల్లుల యజమానులు ఈ విషయాన్ని గ్రహించి రైతులకు అనుకూలంగావ్యవహరించి కొనుగోళ్ళు జరపాలని కోరారు. రంగు మారిన పత్తిని, చెమ్మ చేరిన పత్తిని సీసీఐ వారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కు చూపించగా.. సీసీఐ నిరాకరించిన పత్తిని మిల్లు యజమానులు రైతులను ఇబ్బంది పెట్టకుండా తప్పనిసరిగా మంచి ధర ఇచ్చి కొనుగోళ్ళు చేయాలని ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జ్) కొండయ్య, ఇంచార్జ్ ఆదోని తహసీల్దార్ బాబు, మార్కెట్ యార్డ్ సెక్రటరీ గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

**సబ్ కలెక్టర్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అధికారులు అందరితో కలిసి భారత రాజ్యాంగ పీఠికను చదివించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం అనే విలువలను అందించిందని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ అధికారి రాజ్యాంగ పరిరక్షణ, ప్రజలకు సేవ చేయడమే తమ ప్రధాన బాధ్యతగా భావించాలని కోరారు.

# మూలాన పడ్డ చెత్త సంపద తయారీ కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

చుట్టు చెత్తా చెదారం పేరుకుపోయి పిచ్చి మొక్కలు, ముళ్లకంప చెట్లు పెరిగిపోవడంతో ఆటువైపు ఎవరు పోలేని దుస్థితి ఏర్పడింది. సర్పంచ్, కార్యదర్శి నిర్లక్ష్య వైఖరితో, గాలికి వదిలేయడంతో చెత్త సంపద కేంద్రం మూలాన పడిపోయిందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఆ పంచాయతీకి తడి చెత్త, పొడి చెత్త సేకరణ కోసం ప్రభుత్వం రిక్షాలు, ఆటోలు ఏర్పాటుచేస్తే కానరావడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక పంచాయతీకి దాదాపుగా మూడు లక్షల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆ సొమ్ము వృధాగా ఖర్చు చేసిందని, ఆ సొమ్ము వృధాగా అయిపోయింది. గ్రామంలో చెత్త సంపద కేంద్రం నిర్మించినప్పటి నుండి ఇప్పటివరకు సంబంధిత అధికారి డిప్యూటీ ఎంపిడిఓ ఏమాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేశారని ప్రజలు పలు రకాలుగా ఆరోపణలు చేస్తున్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలపై అధికారులు పర్యవేక్షణ కరువైందని గ్రామాలవైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదన్నారు. ప్రభుత్వ సచివాలయాలు, రైతు సేవా కేంద్రం, ఆరోగ్య కేంద్రం అతి సమీపంలో చెత్త సంపద తయారీ కేంద్రం ఉన్న ఏ ఒక్కరూ పట్టించుకోకుండా చూసి చూడనట్లు పోవడం గమనార్హం. డివిజన్ కేంద్రమైన పత్తికొండ పట్టణానికి అతి దగ్గర్లో ఉన్న చిన్నహూల్తి గ్రామంలో ఇలా కొనసాగితే మారుమూల గ్రామాల్లో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాలు పరిస్థితి ఏమిటని ప్రజలు వాపోతున్నారు.

# అందరి సహకారంతో కాన్వకేషన్ విజయవంతం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** అందరి సహకారంతో రాయలసీమ యూనివర్సిటీ 4వ కాన్వకేషన్ విజయవంతంగా పూర్తి చేశామని యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య వెంకట బసవరావు అన్నారు. బుధవారం యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న కాన్ఫరెన్స్ హాల్‌లో రిజిస్ట్రార్ విజయకుమార్ నాయుడు, వివిధ శాఖల డీన్, ప్రిన్సిపల్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. యూనివర్సిటీని అభివృద్ధి చేసేందుకు అందరి సహకారం అవసరమన్నారు. కాన్వకేషన్‌లో భాగంగా యూనివర్సిటీలో మౌలిక సదుపాయాలు భేష్‌గా ఉన్నాయని కులపతిగా ఉన్న రాష్ట్ర గవర్నర్ చెప్పడం తమకు ఆనందాన్ని ఇచ్చిందన్నారు. దీంతో రెట్టింపు ఉత్సాహంతో యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. యూనివర్సిటీ సమస్యలు, అభివృద్ధి అంశాలపై త్వరలో గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలుస్తామని అన్నారు.

**ఇద్దరు విద్యార్థులు సస్పెండ్ :** ఇటీవల యూనివర్సిటీ హాస్టల్ గదిలో సిగరెట్‌తో ఓ విద్యార్థి మరో విద్యార్థిపై కాల్చిన ఘటనలో కమిటీ రిపోర్ట్ ఆధారంగా ఇద్దరు విద్యార్థులను సస్పెండ్ చేస్తున్నట్లు రిజిస్ట్రార్ విజయ కుమార్ నాయుడు తెలిపారు. డి రాజును కళాశాల నుండి 15రోజుల పాటు సస్పెండ్, శివ గణేష్ నాయక్‌ను కళాశాల నుండి 20రోజుల పాటు సస్పెండ్ చేయడంతో పాటు హాస్టల్ నుండి శాశ్వతంగా సస్పెండ్ చేసినట్లు వివరించారు. హాస్టల్‌లో అసాంఘిక కార్యకలాపాలు జరిగినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనుకడుగు వేయమని హెచ్చరించారు. అలాగే యూనివర్సిటీలో పనిచేస్తున్న ప్రొఫెసర్లకు యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య వెంకట బసవరావు బుధవారం నూతన బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రొఫెసర్ ఎన్టికే నాయక్‌కు డీన్ స్టూడెంట్ వెల్ఫేర్, ప్రొఫెసర్ సివి కృష్ణారెడ్డికి డీన్ అకాడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్ ఎన్ నర్సింహులుకు ఆర్‌యు చీఫ్ వార్డెన్‌గా, ప్రొఫెసర్ సి విశ్వనాథ్ రెడ్డికి ప్రిన్సిపల్‌గా బాధ్యతలను అప్పచెబుతూ చీఫ్‌గా వార్డెన్‌గా తొలగించారు. ప్రొఫెసర్ సి వెంకట సుందరానంద పుచ్చకు ఆర్‌యు ప్రిన్సిపల్, ప్రొఫెసర్ ఆర్ భరత్ కుమార్‌ను ఐక్యు ఏసి, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా నియమించారు. వీరి నియామకం నేటి నుంచి అమలు అయినట్లు పేర్కొన్నారు.

# రైతుల కోసం రైతన్న మీ కోసం కార్యక్రమం

**సంజామలమేజర్,న్యూస్:** సంజామల మండలం నొస్సం గ్రామంలో బుధవారం రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సంజామల టీడీపీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ఏడురోజులపాటు నిర్వహించడం జరుగుతుందని అన్ని గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాల పరిధిలో గల వ్యవసాయ, పశుసంవర్ధక , రెవెన్యూ, ఇంజనీరింగ్ సిబ్బంది మరియు ప్రజా ప్రతినిధులు ప్రతి కుటుంబాన్ని కలుస్తారని ప్రతి కుటుంబం నుండి డేటా స్వీకరించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు గాదంశెట్టి వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి, గాదంశెట్టి లక్ష్మీనారాయణ, అగ్రికల్చర్ అసిస్టెంట్ హరిరామ్ పాల్గొన్నారు.



ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్న దృశ్యం

# విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య అవగాహన కల్పించాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహించిన వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలలో విజేతలను ఎంపిక చేసి వారికి పురస్కారాలు అందజేసినట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఈ పోటీల ద్వారా పిల్లల్లో రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు, పౌర హక్కులు, కర్తవ్యాల పట్ల అవగాహన పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుంచి మొత్తం ముగ్గురు విద్యార్థులను ఉత్తమ ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసినట్లు వివరించారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఎంపికైన ఒక ఉత్తమ విద్యార్థి రాష్ట్రస్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో అవార్డు, ప్రశంసాపత్రం పొందారన్నారు. మిగిలిన ఇద్దరు విద్యార్థులకు జిల్లాస్థాయిలోనే జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందజేయడం జరిగింది.

**కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో :** భారత రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని అందుకు ప్రతి భారతీయుడు తనవంతు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించచారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ 1949 నవంబర్ 26న ప్రజల అందరి తరపున రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని అందువల్లనే నవంబర్ 26ను దేశ ప్రజలు రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు రాజ్యాంగాన్ని రచించడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాలను చదివి మన దేశంలోని సాంస్కృతిక, భాషల, తదితర వైవిధ్యాలను దృష్టిలో పెట్టుకుని ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని తయారు చేసుకున్నామని తెలిపారు. యువత ప్రజాస్వామ్యంలో పాల్గొనడానికి రాజ్యాంగం తప్పనిసరిగా చదవాలని సూచించారు. అనంతరం భారతీయ జీవన గమనాన్ని ప్రతిబింభించే విలువైన సాధనం రాజ్యాంగం అని ఆ గ్రంధాన్ని న్యాయ చట్టాల పరిరక్షణకు తమవంతు కృషి చేస్తామని అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.




అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డీఆర్వో రామునాయక్

# తూనికలు, కొలతల శాఖ దాడులు

**-10 కేసులు నమోదు, రూ.30 వేలు జరిమాన**

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని మేయిన్‌బజార్లో బుధవారం తూనికలు,కొలతలశాఖఅధికారులుబంగారుదుకాణాలపైమెరుపు దాడులు నిర్వహించినట్లు నంద్యాల జిల్లా తునికలు, కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ ఎం.జిలాని బాష తెలిపారు.సుమారు 10దుకాణాలలో ఉన్న ఎలక్ట్రానిక్ కాటాలకు తునికలు, కొలతల శాఖ ముద్ర వేయించుకోకుండా ఉపయోగిస్తుండటంతో ఆ దుకాణాల యజమానులకు రూ.30,000 లు జరిమాన వేయడం జరిగిందని ఎం.జిల్లాని బాష తెలిపారు. కిరాణా షాపులతో పాటు ఇతర వ్యాపార దుకాణాలు నిర్వహిస్తున్న యజమానులు తమ శాఖకు చెందిన ముద్ర వేయించుకోకపోతే వారిపై శాఖాపరమైన చర్యలు చేపట్టి జరిమాన విధిస్తామని ఆయన తెలిపారు. మేట్రాలాజికల్ అధికారులు గ్రామంలో దాడులు నిర్వహించటంతో గ్రామంలోని అన్నీ వ్యాపార సముదాయాలు, ఎరువులు, నీళ్ళ మందులు, కిరాణా, ఇనుము. సిమేంట్, ఆయిల్ దుకాణాలు మూసి వేయడం గమనార్హం. ఈ దాడులలో ఆయన వెంట డ్రోన్, నంద్యాల ఇన్స్పెక్టర్లు నాగరాజు, అనిత, సిబ్బంది హనుమాన్ సింగ్. మధు, శ్రీశాంత్లు పాల్గోన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**-డా.బి.ఆర్. అంబేద్కర్కు ఘనంగా నివాళులు**



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని ఎంపీడిఓ కార్యాలయంలో ఎంపీపీ వీరభద్రుడు, జిల్లా మాల మహానాడు నాయకురాలు,మాణిక్యమ్మ, ఎంపీడిఓ తాహెర్ హుస్సేన్ పరిపాలనఅధికారి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత దేశ రాజ్యాంగ నిర్మాత దివంగత డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడిఓ తాహెర్ హుస్సేన్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత దేశ పాలనకు కావలసిన రాజ్యాంగాన్ని రచించి 1949, నవంబర్ నెల 26వ తేదిన పాలకులు అధికారికంగా రాజ్యాంగాన్ని స్వీకరించారు. అనంతరం 1950 జనవరి 26వ తేదిన రాజ్యాంగాన్ని మన దేశంలో అమలు పరిచారు. 2015 నుండి నంబర్ 26వ తేదిని రాజ్యాంగ దినోత్సవం ప్రకటించిందన్నారు. అనంతరం ర్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు.ఎంపీడిఓ కార్యాలయ ఏఓ రాజేంద్రప్రసాద్, సీనియర్ అసిస్టెంట్‌బాల నరసింహుడు, వెలుగు ఎపీఎం నాగమ్మ, సీసీలు దిల్షాద్, షాజీద, ఎంఆర్సి రాజ్ కుమార్, మాల మహానాడు నాయకులు ఎల్లయ్య పొదుపు గ్రూపుల సభ్యులు పాల్గోన్నారు.

# వెంకటగిరిలో పశువులకు ఉచిత వైద్య శిబిరం

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వెంకటగిరి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ అపార్డ్ ఎన్‌జిఓ ఆద్వర్యంలో బుధవారం పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రిలయన్స్ ఫౌండేషన్, అపార్డ్ ఎన్‌జీఓ స్వచ్ఛంధ సంస్థ సిఈఓ తిరుపతి రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సంతోష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశువుల డాక్టర్ ఏడిఎ రామసుబ్బారెడ్డి, డా. ప్రవీణ్ కుమార్, మధుమతిలు పశువులను పరీక్షించి వైద్య సేవలు అందచేశారు. ఈ సందర్భంగా పశువైద్యులు మాట్లాడుతూ ఆవులు, గేదెల్లో రోగ నిరోధక శక్తి తగ్గితే పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. కావున పశువులకు సరైన పోషణ గల ఆహారం ఇవ్వాలన్నారు. అనంతరం సీజనల్ వ్యాధులపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. అపార్డ్ సంస్థ వారు పశువులకు మినరల్ మిక్చర్ లివర్ టానికులు, జ్వరం టాబ్లెట్లు, హెల్త్ క్యాంపు ద్వారా ఆవులకు, గేదెలకు అందచేశారు. ఈ సందర్భంగా వెంకటగిరి గ్రామస్తులు అపార్డ్ ఎన్‌జీఓకు, రిలయన్స్ ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అపార్డ్ సంస్థ కార్యకర్త జి మధు, గ్రామ నాయకులు, విడిఎఫ్ సభ్యులు, ఎస్‌హెచ్‌జి మహిళలు పాల్గొన్నారు.


పశువులకు వైద్య సేవలు అందచేస్తున్న వైద్యులు రామసుబ్బారెడ్డి

## కార్మికుల కుటుంబ సభ్యులను విధుల్లోకి వెంటనే చేర్పించుకోవాలి

**-కమిషనర్ ను అడ్డుకున్న వామపక్ష నాయకులు**


కమిషనర్ తో మాట్లాడుతున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** చనిపోయిన 13 మంది మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి చేర్పించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్ష నాయకులు రంగన్న, రాజులు కమిషనర్ గంగిరెడ్డిని అడ్డుకున్నారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుండగా కౌన్సిల్ హాల్ బయట వారు నిరసన తెలిపి నినాదాలు చేపట్టారు. వినతి పత్రాన్ని ఇస్తున్న వారిని పోలీసుల అడ్డుకోవడంతో కొద్దిసేపు తోపులాటజరిగింది.కౌన్సిల్ సమావేశం ముగించుకొని బయటకు వస్తున్న మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డిను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూఐదేళ్లపాటు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి విధులు నిర్వహిస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులకు అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపినప్పటికీ విధుల్లోకి తీసుకోవడం లేదన్నారు.

**10 రోజుల్లో విధుల్లోకి తీసుకుంటాం .. కమిషనర్ :-** జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారని, జిల్లా ఇంచార్జి మంత్రి ఇతర జిల్లాలో పర్యటనలో ఉన్న కారణంగా ఆలస్యం అయిందని పది రోజుల్లోనే అప్కోస్ కింద 13 మంది కార్మికుల కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకుంటామని కమిషనర్ గంగిరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారమే చంద్రన్న లక్ష్యం

**-మండల టిడిపి అధ్యక్షులు పంట దిలీప్ కుమార్ రెడ్డి**



**గడివేముల మేజర్ న్యూస్ :** రైతుల సమస్యల పరిష్కారమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అని మండల టిడిపి అధ్యక్షులు పంట దిలీప్ కుమార్ రెడ్డి అన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కరిమద్దెల గ్రామంలో మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో రైతన్నా..మీకోసం కార్యక్రమంనిర్వహించారు.ఈకార్యక్రమ సందర్భంగాకరిమద్దెల గ్రామంలో ఇంటింటికి వెళ్లి పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చని, ఆవు పేడ, ఆవు మూత్రంతో జీవామృతం వంటివి తయారు చేసుకుని మంచి దిగుబడి పొందవచ్చు అని తెలిపారు. అన్నదాత సుఖీభవ అకౌంట్లో జమ అయిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. చూసుకోలేదు అన్నవారికి చెక్ చేయించి మరి వారి బ్యాంకులో పడిందని తెలిపారు.ముఖ్యమంత్రి ఇచ్చిన సందేశ పత్రాన్ని ఇంటింటికి వెళ్లి అందజేసి వారితో ప్రతిజ్ఞ చేయించారు. రైతుల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ సహకారం అందించడమే ఈ కార్యక్రమంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశం అని వివరించారు. ఈ కార్యక్రమంలో కరిమద్దెల టిడిపి సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషనరీ డైరెక్టర్ వడ్డు లక్ష్మీదేవి,ఆంధ్రప్రదేశ్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు బత్తుల సుభద్రమ్మ,బిలకలగూడూరుటిడిపిసీనియర్‌నాయకులు జయప్రకాష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రఫిక్, ఫరూక్,కొర్రపోలురు టిడిపి నాయకులు జయన్న, ఆళ్లగడ్డ టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, దుర్వేసి టీడీపీ సీనియర్ నాయకులు అంగజాల కృష్ణ యాదవ్, అంగజాల శీను, బూజునూరు గ్రామం నుంచి పంట చంద్రహాస్ రెడ్డి బూజనూరు గ్రామ టిడిపిఅధ్యక్షులుపంటవెంకటరామిరెడ్డి,పంట రామకృష్ణారెడ్డి, కరిమద్దెల వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సు కోసమే రైతన్న మీకోసం.. గిత్త

**పగిడ్యాల,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని వారు పంటలు లాభాలు అర్జించి మంచి ఆదాయాన్ని పొందే దిశగా రైతన్న మీకోసం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నందికొట్కూరుఎమ్మెల్యే గిత్తజయ సూర్య తెలిపారు. బుధవారం నందికొట్కూరు మండల పరిధిలోని శాతనకోట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతన్న మీకోసం ఇంటింటి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు నందికొట్కూరు వ్యవసాయ సహాయ సంచాలకులు గిరీష్ మరియు



వ్యవసాయ అధికారి షేక్షావలి పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ రైతులతో మమేకమై మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనిమారుతున్న ఆహారాల అలవాటులకు అనుగుణంగా అధిక దిగుబడినిచ్చే పంటలు పండించుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. పంచసూత్రాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.టిడిపి నాయకులు అక్బర్ బాషా, చింతకుంట నారాయణ,షేక్ మహమూద్ ఖాద్రి,లక్ష్మీనారాయణ.,గుట్టపాటి వెంకటరెడ్డి,ఎంపిటిసి గుట్టపాటి.చిన్న సుబ్బయ్య,తిమ్మారెడ్డి, సినిమా డైరెక్టర్ ఆరే వెంకటేశ్వర్లు,ఎం .కృష్ణుడు, లంకల కృష్ణుడు.. గొల్ల.రామకృష్ణ,అగ్రికల్చర్ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**-రాజ్యాంగంతోనే అందరికీ రక్షణ**

**మిడుతూరు,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంతోనే అందరికీ రక్షణ అని అంబేద్కర్ అన్నారు బుధవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల అభ్యున్నతికే రాజ్యాంగం పని చేస్తుందని, రాజ్యాంగ రక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. రాజ్యాంగం ద్వారానే సమసమాజ నిర్మాణం సాధ్యమౌతుందని కాత రమేశరెడ్డి రాజ్యాంగం ఆమోదం పొందిన రోజును పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందడంతో అందరికీ సమాన హక్కులు ఎంపిడిఓ దశరథ రామయ్య అన్నారు. మండల కేంద్రంలో కస్తూర్బా బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ,ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీదేవి ఉపాధ్యాయులతో కలిసి 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్ యాదవ్ సీనియర్ టిడిపి నాయకుడు గుండం సర్వోత్తమ్ రెడ్డి ఎమ్మార్వో శ్రీనివాసులు, ఏవో పీరు నాయక్ ఏపిఎం సుబ్బయ్య ఎంపీడీవో కార్యాలయమ్ సిబ్బంది,స్కూల్ విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

# ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు

**సెట్కూర్ సిఈఓ డాక్టర్ వేణుగోపాల్**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** ప్రజాస్వామ్యానికి హక్కులే పునాధులు అని సెట్కూర్ సిఈఓ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెట్కూర్ సిఈఓ డాక్టర్ వేణుగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నివసించే అన్ని మతాల ప్రజల మధ్య ఐక్యత, సమానత్వం



నెలకొనేలా, ఎటువంటి వివక్షకు తావులేకుండా ప్రతి పౌరుడికి హక్కులు కల్పించే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ ప్రవేశిక, దేశ పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించడంతో పాటు వారి మధ్య సోదరభావాన్ని ప్రోత్సహించే లక్ష్యాలను స్పష్టంగా ప్రతిపాదిస్తుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడటానికి ప్రతి పౌరుడికి లభించే హక్కులే పునాధిగా నిలుస్తాయని, నేటి భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలకు వివిధ రంగాల్లో లభిస్తున్న సమాన అవకాశాలన్నీ రాజ్యాంగ మహోన్నతతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మ, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూనా, సెట్కూర్ సూపరిండెంట్ శ్యామ్‌బాబు, అధ్యాపకురాలు వరలక్ష్మి, అరుణలు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీలో ప్యాపిలి విద్యార్థినీ హెచ్.లాస్య ప్రతిభ

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలలో ప్యాపిలి కెజిబివి పాఠశాలకు చెందిన విద్యార్థినీ హెచ్. లాస్య 2వ స్థానంలో నిలిచి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదుగా బుధవారం ప్రశంసా పత్రాన్ని, పథకాన్ని అందుకోవడం సంతోషకరంగా ఉందని ప్రిన్సిపాల్ అన్నారు.



సూర్య
గురువారం | 27 నవంబరు 2025

# దేశ సమైఖ్యత, సమగ్రతకు రాజ్యాంగమే మూలం

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** దేశ సమైఖ్యత, సమగ్రతకు రాజ్యాంగమే మూలమని అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ అన్నారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం భారత దేశాన్ని ఐక్యంగా నిలబెట్టి ప్రజలందరికి సమాన హక్కులు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ క్రాంతి కుమార్, సూపరింటెండెంట్ రామకృష్ణ, మంజూరు బాష, సిబ్బంది శ్రీకాంత్, శ్రీదేవి, అనంత వెంకటేష్, కుమార్, వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీస్ కార్యాలయంలో :-** జిల్లా పోలీస్ కార్యాలయంలో హోంగార్డ్సు కమాండెంట్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్‌ల ఆద్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశానికి ఒక ప్రత్యేకమైన రాజ్యాంగం కావాలని అంబేద్కర్ లాంటి మహానుభావులు కృషి చేసి రాజ్యాంగాన్ని తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, హోంగార్డ్సు డిఎస్పీ ప్రసాద్, ఆర్‌ఐలు నారాయణ, జావేద్, పోతల రాజు, ఆర్‌ఎస్ఐలు, ఏఆర్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న పోలీసులు


ప్రతిజ్ఞ చేస్తున్న కార్పొరేషన్ సిబ్బంది

# ఇన్‌ఛార్జ్ పంచాయతీ కార్యదర్శిగా రంగస్వామి

**– ఇన్‌ఛార్జ్‌లతో కొనసాగుతున్న పాలన**

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగి మేజర్ పంచాయితీకి ఇన్‌చార్జి పంచాయితీ అధికారిగా రంగస్వామిని నియమిస్తున్నట్లు జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ప్రస్తుతం ఇన్‌చార్జిగా ఉన్న చంద్రశేఖర్ ఇటీవల పదోన్నతలో భాగంగా ఈ.ఓ. ఆర్.డిగా డోన్ మండలానికి బదలీ అయ్యారు. అప్పటి నుండి ఇన్‌చార్జి పంచాయితీ కార్యదర్శిగా ఈఓఆర్‌డిగా ఉన్న ఈశ్వరయ్య ఇన్‌చార్జి పంచాయితీ కార్యదర్శిగా పనిచేయడం జరిగింది. అయితే ఇటీవల జిల్లా అధికారులు పంచాయితీ అధికారులను పంచాయితీ కార్యదర్శులను నియమించడంలో బిల్‌కలెక్టర్‌గా పనిచేస్తున్న రంగస్వామి అనే అధికారిని ఇన్‌చార్జి పంచాయితీ కార్యదర్శిగా నిమించినట్లు ఉత్తర్వులు కూడా రావడం జరిగింది. దాదాపుగా ఒక సంవత్సరం కావున్నా.. రెగ్యులర్ పంచాయితీ కార్యదర్శులు లేక ఇన్‌చార్జిలతోనే పాలన కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కోసిగి మేజర్ పంచాయితీ పెద్ద గ్రామం కావడంతో రెగ్యులర్ పంచాయితీ కార్యదర్శి ఉంటే ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని గ్రామస్తులు కోరుతున్నారు.


ఇన్‌చార్జి పంచాయితీ అధికారిగా రంగస్వామి

## శ్రీ నారాయణ ఆంజనేయ స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

**బండిఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నారాయణాపురం గ్రామంలో వెలిసిన శ్రీ నారాయణ ఆంజనేయ స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారోత్సవం బుధవారం అట్టహాసంగా సాగింది. దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా కె.వెంకటరమణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్మకర్తల మండలి సభ్యులుగా పి.నాగచెన్నయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, బి.వెంకటరమణ, జి.కళ్యాణి, ఎం.లక్ష్మీదేవి, పి.సుబ్బమ్మ, జి.జయలక్ష్మమ్మ, ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఆలయ పూజారి వంకటశేషయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం నంద్యాల డివిజన్ దేవాదాయ శాఖ తనిఖీ అధికారి హరిశ్చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన చైర్మెన్ వెంకటరమణ మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డికి, మహానంది దేవస్థానం మాజీ చైర్మెన్ కంచెర్ల సురేష్ రెడ్డికి, కంచెర్ల మనోహర్ చౌదరికి, తెదేపా మండల కన్వీనర్ నాగకృష్ణా రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నాగప్రసాద్, సిబ్బంది, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి

# పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత అందరిపై ఉంది

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీవో నూర్జహాన్ అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఆర్జిఎస్ఏ ఆధ్వర్యంలో ఎల్ఎస్డిజి గోల్స్ లో భాగంగా పరిశుభ్రత మరియు పరిసరాల పచ్చదనంపై ఎస్ హెచ్జిమహిళలు మరియు వివోఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ ఎంపీడీవో నూర్జహాన్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత ఉన్నట్లయితే ఆ గ్రామాలు అభివృద్ధి పథంలో ఉంటాయన్నారు. రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.



పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# కస్బా ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం

**బనగానపల్లెరూరల్ మేజర్ ,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వై. సుంకన్న ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వకృత్వ పోటీలు క్విజ్ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ రచన కమిటీ అద్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2015వ సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125వ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా నవంబరు 26న జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ విధంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అన్ని యాజమాన్య పాఠశాలలు, కళాశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు సత్యప్రకాష్ , సయ్యద్ అబ్దుల్ కలీం, జక్కుల విజయ దుర్గ, ముంతాజ్ బేగం, మహేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ గురించి వివరిస్తున్న విద్యార్థిని

# అబాకస్‌లో నారాయణ విద్యార్థి ప్రతిభ

**:- అంతర్జాతీయ అబాకస్ పోటీలకు ఎంపికైన నిత్యశ్రీ**

**కర్నూలుస్పోర్ట్స్,మేజర్‌న్యూస్ :** జార్జియాలో డిసెంబరు 4న జరిగే అంతర్జాతీయ స్థాయి అబాకస్ పోటీలకు నారాయణ పాఠశాలలో 2వ తరగతి చదివే విద్యార్థి ఎం నిత్య శ్రీ ఎంపికైనట్లు స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ బాషా తెలిపారు. బుధవారం స్థానిక మాధవ్ నగర్‌లోని నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా అన్వర్ బాషా మాట్లాడుతూ గణితం అంటే కష్టమైనదని ప్రతి విద్యార్థికి అపోహలు ఉంటాయని కానీ అబాకస్ ద్వారా కూడిక, తీసివేత, గుణకారం, భాగహారం మరియు వర్గ, ఘనమూలాలను పూసలతో సులభంగా సమాధానాలు రాబట్టవచ్చని సూచించారు. ఆగస్టు నెలలో యుసి మస్ అకాడమీ హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం కైవసం చేసుకుని అంతర్జాతీయ పోటీలకు ఎంపికైనందుకు గర్వంగా ఉందన్నారు. రాజ్ కుమార్, ఉమా మహేశ్వరి దంపతులు, ఉపాధ్యాయుల కృషి ఫలితంగా రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థి నిత్యశ్రీని అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

## ఎమ్మిగనూరుకు చేరుకున్న ట్రైనీ కలెక్టర్ల బృందం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ట్రైనీ కలెక్టర్ల బృందం బుధవారం ఎమ్మిగనూరు చేరుకున్నారు. మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి వారిని స్వాగతం పలికి సత్కరించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గురించి, వివిధ విభాగాలు, బాధ్యతలు గురించి వివరించారు. ట్రైనీ కలెక్టర్లు శుభంగి సుదర్శన్ కేకన్, నిధి గొయల్, బురహన్ జమాన్, అషుతోష్ గుప్తా, రాం శంకర్ మీనాలు నేటి నుండి 3 రోజులు పట్టణంలోని పలు వార్డులో పర్యటిస్తారని తెలిపారు.


ట్రైనీ కలెక్టర్లతో మున్సిపల్ కమిషనర్

## అంతరాష్ట్ర ఖోఖో పోటీలలో విద్యార్థుల ప్రతిభ

**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** అంతరాష్ట్ర స్థాయి కోకో పోటీలలో తుగ్గలి జడ్పీ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి, నాలుగవ స్థానం సాధించారు.మద్దికేరలో సుబ్రహ్మణ్య స్వామి షష్టి మహోత్సవ సందర్భంగా జరిగిన అంతర్రాష్ట్ర కోకో టోర్నమెంట్‌లో తుగ్గలి విద్యార్థులు పాల్గొని, నాలుగవ స్థానం సాధించి షీల్డ్, నగదు బహుమతి అందుకున్నారు. దీంతో ఆ విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అగస్టీన్, వ్యాయామ ఉపాధ్యాయుడు చందు నాయక్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ధను, మోటో,అనిల్, లక్కీ, హరి, శివ, సాయి, పవన్ పవన్, రామ్మోహన్, విజయ్, మహేంద్ర, రంజిత్, అరుణ్, రంగా, భాష,మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.


అంతరాష్ట్ర కోకో పోటీల్లో ప్రతిభ చాటిన జట్టు

## బడుల్లో రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ రోజూ చేయించాలి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** బాల్యం నుంచే ప్రతిరోజు బడుల్లో ప్రార్థన సమయంలో విధిగా రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించాలని ఎస్టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోర్ల సుధాకర్ అన్నారు భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం ఎస్టీటీఎఫ్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు ప్రతిజ్ఞ చేయించడం ద్వారా రాజ్యాంగంపై బాల్యంనుంచే బాలలకు గౌరవము,అధ్యయనం చేయాలనే అసలోచ పెరుగుతుందన్నారు.బాలల్లో రాజ్యాంగ హక్కులు, విలువలు,లక్ష్యాలు, ఆర్టికల్స్ మీద పూర్తి అవగాహన కల్పించడం వల్ల వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది భవిష్యత్తు తరానికి అందించిన వారమవుతామని అన్నారు.భారత రాజ్యాంగమనేది కేవలం చట్టాల సంకలనం కాదని,ఇది దేశ పాలనకు మార్గనిర్దేశం చేసే ఒక సజీవ పత్రమని అన్నారు.ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారులు గంగాధర్,శ్రీనివాసులురాష్ట్రనాయకులు,జిల్లానాయకులు పాల్గొన్నారు.




## విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహిద్దాం:- డిఈఓ, డిఎస్‌డిఓ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావులు అన్నారు. బుధవారం నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలను వారు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు స్నేహపూర్వకంగా క్రీడా పోటీల్లో పాల్గొనాలన్నారు. విద్యార్థులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. అనంతరం గెలుపొందిన వారికి ప్రశంసపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో కర్నూలు అర్బన్ ఎంఈఓ-2 అబ్దుల్ రెహమాన్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పాములపాడులో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజాసంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వివిధ ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.డాక్టర్ నాగన్న, గట్టు శంకర్ గౌడ్, అంకన్న, ప్రభాకర్, అబ్రహం, బాలస్వామి,నాగరాజు, ముర్తుజావలి , షేక్షావలి, తదితర నేతలు మాట్లాడుతూ,రాజ్యాంగం ప్రతి భారత పౌరుడికి లభించిన గొప్ప వాగ్దానం, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించే పవిత్ర గ్రంథమని అన్నారు.రాజ్యాంగాన్ని మార్చే లేదా దెబ్బతీయాలనే ప్రయత్నాలను ప్రజలు ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. మత ఛాందసత్వం, విభజనాత్మక రాజకీయాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో రాజన్న, నరసింహులు గౌడ్, మోహన్ బలరాం సుంకన్న బాలయ్య ఏసన్న,ప్రజాసంఘాల, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్‌తోనే అభివృద్ధి సాధ్యం



చెత్తను ట్రాక్టర్‌ను అందిస్తున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కొలిమిగుండ్ల మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర రెడ్డి, ఎంపిడిఒ దస్తగిరిబాబు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో గ్రామ పంచాయితీకి మంజూరైన నూతన ట్రాక్టర్‌ను మూలే రామేశ్వర రెడ్డి ప్రారంభించారు. గ్రామాల పరిశుభ్రత అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ చంద్రమౌళి, గ్రామ సర్పంచ్ జినుగు శివరాముడు, పంచాయితీ కార్యదర్శి ఉదయ్, టీడీపీ నాయకులు ఇటిక్యాల బాలిరెడ్డి, కమ్మవారిపల్లె రాందాస్, వెంకటేశ్వర రావు, విజయ్, పోరెడ్డి చిన్నపురెడ్డి, తోట శివారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఆదర్శం



పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరుటౌన్,మేజర్‌న్యూస్:** భారతదేశ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమని సమతా సైనిక దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సి.రంగయ్య పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక సమతా సైనిక దళ్ కార్యాలయంలో మంగళవారం 76వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి దేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, రాజకీయ అవసరాల కోసం రాజ్యాంగ సవరణలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ సవరణలు జరిగినా, రాజ్యాంగం యొక్క మౌలిక విలువలను, ఆత్మను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ముఖ్యంగా భావి పౌరులైన పిల్లలకు రాజ్యాంగం పట్ల గౌరవం, అవగాహన పెంచేందుకు 5వ తరగతి నుంచే పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగ పాఠాలను చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు రాజోలప్ప,నాగప్ప, రాయలసీమ నాయకులు పరమేష్, గోవిందు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయండి

– నేర సమీక్ష నిర్వహించిన ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ సునీల్ షెరాన్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలని జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో నేర నియంత్రణపై మాట్లాడారు. నమోదైన కేసులలో నిందితుల అరెస్టులు, కేసుల దర్యాప్తులు, వాటి వివరాలు, పురోగతిపై ఆరాతీసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేర నియంత్రణ, నేరస్తులను పట్టుకోవాలని ఎస్పీ సూచించారు. స్టేషన్‌లో నమోదయ్యే కేసుల వివరాలలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. ఈ వివరాలతో వ్యక్తుల పూర్తి సమాచారం తెలుస్తుందని అన్నారు. గ్రేవ్, పిటి, హత్య, సైబర్ క్రైమ్, మిస్సింగ్, ఎస్సీ, ఎస్టీ తదితర కేసులపై ప్రత్యేక దృష్టి సారించి నేరస్తులకు శిక్షపడేలా చూడాలని అన్నారు. మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలు జరుగకుండా ప్రత్యేక చర్యలతో పాటు రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారు, అనుమానితులు, ఫోక్సో కేసులతో నిందితుల కదలికలపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. గంజాయి, మద్యం, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్‌పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని పునరావృత్తం కాకుండా చూసుకోవాలని తెలిపారు. సమావేశంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మందా జావళి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్‌బాబు, డిఎస్పీలు ప్రమోద్, శ్రీనివాసులు, రామాంజి నాయక్, జిల్లాలోని పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన టీడీపీ నేతలు




పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లెను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంపై బనగానపల్లె టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారంనాడు స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసినపాత్రికేయులసమావేశంలో వారు మాట్లాడుతూ బనగానపల్లెను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మరువలేనిదని వారు తెలిపారు. గతంలో నంద్యాల రెవెన్యూ డివిజన్‌లో బనగానపల్లె ఉండగా ఆ తరువాత జరిగిన మార్పుల్లో డోన్ రెవెన్యూ డివిజన్‌లోకి బనగానపల్లెను కలపడంతో ఈ నియోజకవర్గంలో ఉన్న కొలిమిగుండ్ల, సంజామల, కోవెలకుంట్ల, అవుకు, బనగానపల్లె మండలాల వారికి చాలా ఇబ్బందిగా తయారైంది. ముఖ్యంగా ఈ ఐదు మండలాల వారు రెవెన్యూ డివిజన్ డోన్‌కు చేరుకోవడానికి కనీస రవాణా సౌకర్యం కూడా లేకపోవడంతో ఇన్నిరోజులపాటు ఎన్నో అవస్థలకు ఇబ్బందులకు గురయ్యారన్నారు. అయితే ఈ విషయాన్ని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో చర్చించి బనగానపల్లెను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడానికి ఒప్పించారని ఇది ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఏదైనా పట్టుదలతో సాధించే వ్యక్తి అని గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎస్.ఆర్.బి.సి నుంచి దద్దనాలకు నీరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట తప్పకుండా అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ ఎస్.ఆర్.బి.సి నుండి దద్దనాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని అందించి పడమటి పల్లెలకు త్రాగు, సాగు నీటికి ఇబ్బంది లేకుండా చేశారని తెలిపారు. అలాగే బనగానపల్లె పట్టణానికి రింగు రోడ్డు తీసుకురావడంతో పాటు ఇప్పటికే పనులు కూడా కొనసాగుతున్నాయని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఓ గ్రామ పంచాయితీలో అండర్ డ్రైయినేజ్ వ్యవస్థను తీసుకొచ్చి శరవేగంగా పనులను చేయించడం ఒక్క మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డికే సాధ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, భాను ముక్కల సొసైటీ ఛైర్మన్ కలాం, రాయలసీమ సలాం, భూషన్న, మిట్టపల్లె సర్పంచ్ తులసి రెడ్డి, అల్తాఫ్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా భారతరాజ్యాంగ దినోత్సవం



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రాణెమ్మ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్,మహాత్మ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా ఎంపిడిఓ రాణెమ్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజుగా ప్రతి ఏటా నవంబరు 26న మనదేశంలో సంవిధాన్ దివాస్ అనికూడా పిలువబడే రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటారు.1949 నవంబరు 26న,భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది.ఇది 1950 జనవరి 26నుండి అమలులోకి వచ్చిందని తెలిపారు.ఇది భారతదేశం యొక్క ప్రజాస్వామ్య విలువలను జరుపుకుంటుందని,మరియున్యాయం,సమానత్వం,మరియు సౌభ్రాతృత్వం పై అవగాహన కల్పిస్తుందని తెలిపారు. అదేవిధంగా వీఓఏలకు,ఎస్,హెచ్,జి మహిళలకు పచ్చదనం,పరిశుభ్రత, పరిరక్షణ పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ మహేశ్వరి,ఎపిఓ శ్రీనివాసులు, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వెలుగు ఏపియం రామేశ్వర్, సిసిలు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పరిశోధన స్థానం ను సందర్శించిన శ్రీ సంకల్ప్ స్కూల్ విద్యార్థులు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్, విద్యార్థులు సమాచారంతో కూడిన విద్యా యాత్రను నిర్వహించారు. ఈ ప్రయాణం మహానంది, నంద్యాల సమీపంలో ఉన్న వై.ఎస్.ఆర్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం వరకు కొనసాగింది.విశ్వవిద్యాలయ అధికారులు పిల్లలను ఎంతో ప్రేమతో స్వాగతించారు. అనంతరం వారు ఆకర్షణీయమైన పీపీటీల ద్వారా మనకు మేలు చేసే కీటకాలు, హానికర కీటకాలు, అవి మనకు మరియు మొక్కలకు కలిగించే ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే వివిధ రకాల మట్టులు, వాటి లక్షణాలు, ఏ మొక్క ఏ రకం నేలలో బాగా పెరుగుతుందో కూడా అర్థమయ్యేలా తెలియజేశారు.తర్వాత విద్యార్థులను వ్యవసాయ భూములకు తీసుకెళ్లి, అక్కడ ఉల్లిపాయ, సీతాఫలం, జామ వంటి పంటలు ఎలా పెరుగుతాయి, వాటి అంకురోత్పత్తి (జర్మినేషన్) ప్రక్రియ ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా చూపించారు. ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ ఈ అనుభవం పిల్లల్లో ఎంతో ఉత్సాహాన్ని కలిగించింది. ఈ మంచి అవకాశాన్ని కల్పించినందుకు విశ్వవిద్యాలయ వర్గాల అతిథి సత్కారానికి పాఠశాల నిర్వాహణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న పోలీసులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడు తూ అమూల్యమైన రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతిఒక్కరు అనుభవిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. డా.అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. భారత రాజ్యాంగాన్ని 1949, నవంబరు 26న రాజ్యాంగ సభ ఆమోదించి ఇప్పటి కి 76 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని తద్వారా దేశ ప్రజలందరికి సమాన హక్కులు దక్కాయని అన్నారు. డిఎస్పీలు ప్రమోద్, రామాంజి నాయక్, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## 2029 ఎన్నికల్లో చంద్రబాబునాయుడికి బుద్ధి చెబుదాం..అవాజ్ కమిటీ

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే జలదుర్గం గ్రామాన్ని మండలంగా చేస్తామని చెప్పిన చంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకోలేదని అవాజ్ కమిటి అధ్యక్షులు రసూల్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ 10వేలకు పైగా జనాభా, ప్రభుత్వ ఆసుపత్రి, పోలీసుస్టేషన్, హాస్టల్, పశువైద్యశాల, గ్రంథాలయం, అంగన్‌వాడి కేంద్రాలు, 9వేలకు పైగా భూమి జలదుర్గం గ్రామ పరిధిలో ఉందన్నారు. పంచాయితీలో గ్రామాన్ని మండలంగా చేయకుండా మాటచెప్పి తప్పడం దారుణమన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే పెద్ద హరివనం గ్రామాన్ని మండలంగా చేసి, జలదుర్గం గ్రామాన్ని మండలంగా ప్రకటించకపోవడం విడ్డూరమని అన్నారు. మాట తప్పిన చంద్రబాబునాయుడుకి రాబోయే 2029 ఎన్నికల్లో జలదుర్గం గ్రామ ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

సూర్య
గురువారం | 27 నవంబరు 2025

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

❍ వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025లో మహిళల 200 మీ. & 400 మీ. ఈవెంట్‌లో దీప్తి జివాంజి (తెలంగాణ) రెండు స్వర్ణ పతకాలు సాధించింది. అయితే ఇవి ఎక్కడ జరుగుతున్నాయి?

**- ఆస్ట్రేలియాలోని బ్రిస్బెన్**

❍ భారతదేశంలో మొట్టమొదటి సెమీ కండక్టర్ ఇన్నోవేషన్ మ్యూజియంను టెక్నాలజీ చీఫ్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ (టి-చిప్) ఎక్కడ ప్రారంభించింది?

**- హైదరాబాద్**

❍ ఉద్యోగినులకు నెలసరి సెలవు తప్పనిసరి చేసిన తొలి రాష్ట్రం ఏది?

**- కర్ణాటక**

❍ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యువశాస్త్ర, సాంకేతిక నిపుణులను ఆకర్షించేందుకు 2025 అక్టోబరు 01 నుండి కొత్త వీసా కేటగిరి 'కె వీసా' ను ప్రవేశపెట్టిన దేశం ఏది?

**- చైనా**

❍ భారతదేశపు మొట్టమొదటి ధరించగలిగే పేమెంట్ సిస్టమ్‌ను ప్రారంభించడానికి మ్యూజ్ వేరబుల్స్ సంస్థ నేషనల్ పేమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. అయితే దీన్ని రూపొందించినది ఎవరు?

**- ఐఐటి, మద్రాసు**

❍"ఆమె సూర్యుడిని కబళించినది" - పుస్తకాన్ని ఇటీవల ఏ.పి. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. కాగా ఆ పుస్తక రచయిత ఎవరు?

**- లక్ష్మీ ముగ్ధశ్వర్ పురి**

❍ ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయిసిఎన్)లో ఇటీవల సభ్యత్వం పొందిన దేశం ?

**- అర్మేనియా**

❍ రక్షణ రంగంలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించడంతో పాటు సంచార పంపిణీ సహకారానికి సంబంధించి భారత్ ఏ దేశం మధ్య ఇటీవల 3 కీలక ఒప్పందాలు కుదిరాయి?

**- ఆస్ట్రేలియా**

❍ నకలీ మద్యం అమ్మకాలను అరికట్టడానికి ఎక్సైజ్ సురక్ష యాప్‌ని ప్రారంభించిన రాష్ట్రం ఏది?

**- ఏ.పి.**

❍ ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ నుండి అధికారికంగా గుర్తింపు పొందిన దేశంలోని తొలి డ్యుగాంగ్ కన్జర్వేషన్ రిజర్వు ఏ రాష్ట్రంలో ఉంది? **- తమిళనాడు**

❍ వన్డేల కోసం టీమ్ ఇండియాకు బిసిసిఐ కొత్త కెప్టెన్‌ను నియమించింది. రోహిత్ స్థానంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సారధి ఎవరు?

**- శుభమన్ గిల్**

❍ దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో భారత్ 22 పతకాలు సాధించి 10వ స్థానంలో నిలిచింది. అయితే తొలి స్థానంలో ఉన్న దేశం ఏది?

**- బ్రెజిల్. (మొత్తం 44, స్వ.15, ర.20, కా.9)**

❍ ఇటీవల ఎమ్3ఎమ్ హురున్ ఇండియా సంపన్నుల జాబితాను విడుదల చేసింది. దాని ప్రకారం రూ. 2.84 లక్షల కోట్ల సంపదతో భారతదేశపు అత్యంత సంపన్న మహిళగా నిలిచింది ఎవరు?

**- రోషిణి నాడర్ మల్హోత్రా.**

❍ వేలిముద్రల మోసాలు అరికట్టడానికి పామ్ సెక్యూర్ డివైస్ అనే వినూత్న బయోమెట్రిక్ సాధనాన్ని అభివృద్ధి చేసిన ఐఐటి ఏది?

**- కాన్పూర్**

❍ ఇటీవల మలేషియాలో జరిగిన వరల్డ్ సోషల్ సెక్యూరిటీ ఫోరమ్‌లో భారత్‌కి అరుదైన గౌరవం దక్కింది. సోషల్ సెక్యూరిటీలో రాణించినందుకు గాను మనదేశం అందుకున్న అవార్డు ఏది?

**- ఇంటర్నేషనల్ సోషల్ సెక్యూరిటీ అసోసియేషన్**

❍ ఇటీవల సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ సంబంధించి రెండు కీలక బదిలీలు జరిగాయి. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ డైరెక్టర్ జనరల్‌గా, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ డైరెక్టరుగా నియామకం అయిన వారి పేర్లేంటి?

**- ప్రవీణ్ రంజన్, ప్రవీణ్ కుమార్.**

❍ ఇంపాటియెన్స్ రాజిబియానా అనే కొత్త బాల్సమ్ పుష్ప జాతిని ఏ రాష్ట్రంలో కనుగొన్నారు?

**- అరుణాచల్‌ప్రదేశ్**

❍ 2025 హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో భారతదేశం ర్యాంక్ ఎంత?

**- 85 (2024తో పోలిస్తే 5 స్థానాలు తగ్గింది)**

❍ ఇటీవల రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం భారతదేశంలోని ఏ రాష్ట్రంలో యుపిఐ లావాదేవీల తలసరి వినియోగ తీవ్రత ఎక్కువగా ఉంది?

**- తెలంగాణ**

❍2025-26 సం.నకు యుఎన్ గ్లోబల్ జియోస్పేషియల్ ప్రాంతీయ కమిటీకి సహ ఛైర్ పర్సన్‌గా ఏ దేశం ఎన్నికైంది?

**- భారత్**

❍ అధిక దిగుబడినిచ్చే ఎక్కువ కాలం పండించే పత్తి సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం అక్టోబరు 2025లో ప్రారంభించిన మిషన్ ఏది?

**- కపాస్ క్రాంతి మిషన్**

❍ దాడులు, వేదింపులకు గురయ్యే హిజ్రాలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించడానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం అరణ్ (రక్షణ) పేరుతో వసతి గృహంను ప్రారంభించింది?

**- తమిళనాడు**

❍ భారతదేశం యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కి 2026-2028 కాలానికి సభ్యదేశంగా ఎన్నికైంది. కాగా ఈ యుఎన్‌హెచ్‌ఆర్‌సి ఏ సం.లో స్థాపించబడినది?

**- 2000**

❍ భారతదేశం యొక్క ఎలక్ట్రిక్ వాహనాలు మరియు బ్యాటరీ సబ్సిడీలకు ఏ దేశం ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) లో ఫిర్యాదు చేసింది?

**- చైనా**

❍ ఫిలిపైన్స్‌లోని మనీలాలో నిర్వహించిన మిసెస్ యూనివర్స్ విజేతగా భారత్‌కి చెందిన అమ్మాయి గెల్చింది. ఆమె ఎవరు?

**- షెర్రీ సింగ్**

❍ జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలో చీనాబ్ నదిపై సవాల్ కోటె ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్‌ను నిర్మించేందుకు పర్యావరణ కమిటి అనుమతి ఇచ్చింది. అయితే దీని సామర్థ్యం ఎంత?

**- 1856 ఎమ్.డబ్ల్యు.**

❍వ్యవసాయ రంగంలో కృత్రిమ మేథ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ తెలంగాణ విశ్వవిద్యాలయం ఏ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకుంది?

**- ఆస్ట్రేలియాలోని వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీతో**

❍ ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు? అలాగే 2025 వరల్డ్ ఫుడ్ డే థీమ్ తెల్పండి?

- **అక్టోబరు 16** (థీమ్ - హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఫర్ బెటర్ ఫుడ్ & ఎ బెటర్ ఫ్యూచర్)

❍ ఫ్యూచర్ రెడీ రైల్వేస్ అనే థీమ్‌తో ఆసియాలోనే అతిపెద్ద ఇంటర్నేషనల్ రైల్వే ఎగ్జిబిషన్ 2025 ఎక్కడ జరిగింది?




**- న్యూఢిల్లీలో**

❍ ఇటీవల గనుల మంత్రిత్వశాఖ ఇటీవల సున్నపు రాయిని ప్రధానఖనిజంగా వర్గీకరించింది. అయితే సున్నపురాయి యొక్క రసాయన ఫార్ములా ఏమిటి?

**- కాల్షియం కార్బోనేట్**

❍ 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి ఆఫ్ గ్లోబల్ స్టాండర్డ్స్ అనే జాతీయ చొరవ కింద నామినేట్ చేయబడిన డ్జుకో లోయ ఎక్కడ ఉంది?

**- నాగాలాండ్**

❍ మలేషియాలో జరిగిన సుల్తాన్ ఆఫ్ జోహార్ కప్ 2025లో ఆస్ట్రేలియా విజేతగా నిలవగా, భారతదేశం రజిత పతకం గెల్చుకుంది. అయితే ఈ కప్ ఏ క్రీడకు సంబంధించినది?

**- హాకీ**

❍ ఇరుదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడానికి బుద్ధుడి పవిత్ర అవశేషాలను ఏ దేశంలో ప్రదర్శనకు ఉంచినట్లు కేంద్ర సాంస్కృతిక శాఖ ఇటీవల తెల్పింది?

**- రష్యా**

❍ వ్యవసాయ బోర్లన్నింటికి సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తుంది. దీన్ని ఎక్కడ తొలుత చేపట్టనున్నారు?

- **నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూర్ మండలంలో** 7500 బోర్లకు సౌరఫలకాలు. వ్యయం రూ. 258 కోట్లు. యస్.పి.డిసిఎల్ భరిస్తుంది.

❍ రెడీ, రెలవెంట్ & రెసర్జెంట్ 11 : షేపింగ్ ఎ ఫ్యూచర్ రెడీ ఫోర్స్ పుస్తకాన్ని 2025 అక్టోబరు 14న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విడుదల చేసారు. అయితే రచయిత ఎవరు?

**- అనిల్ చౌహాన్**

❍ బెర్లిన్‌లో జరిగిన ప్రపంచ ఆరోగ్య సదస్సు 2025లో ప్రసంగించిన తొలి భారతీయ నటి ఎవరు?

- **కృతిసనన్** (యుఎన్ఓ పాపులేషన్ ఫండ్ ఇండియాకి లింగ సమానత్వ రాయబారి)
ఈ సమావేశం థీమ్ విచ్ఛిన్నమవుతున్న ప్రపంచంలో ఆరోగ్యానికి బాధ్యత వహించడం.

❍ సస్టైనబుల్ ట్రేడ్ ఇండెక్స్ 2025లో ఇండియా ర్యాంక్ ఎంత?

- **23** (తొలి 3 స్థానాలు యుకె, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా)

❍ రాష్ట్రం నుండి బయటకు వెళ్ళే వ్యక్తుల రవాణా కోసం శ్రద్ధాంజలి పథకాన్ని ప్రారంభించిన రాష్ట్రం ఏది?

**- అస్సాం**

❍ వన్యప్రాణుల చట్టం 1972ను సవరించిన మొదటి రాష్ట్రం ఏది?

- **కేరళ** (వన్యప్రాణుల సంరక్షణ కోసం ఇటీవల కోటి రూపాయలతో ప్రత్యేక బడ్జెట్ విడుదల చేసింది)

❍ ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలిలో సభ్యదేశంగా (2026, జనవరి 01 నుండి 2028 వరకు 3 ఏళ్ళు)కు భారత ఎన్నోసారి ఎన్నికైంది.

- **7వ సారి** (మొత్తం సభ్యదేశాలు 47, అధ్యక్షుడు ఓమర్ జ్నిబర్ (మొరాకో)

❍ బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌లో తొలి మహిళ ఫ్లైట్ ఇంజనీర్‌గా ఎవరు నియమితులయ్యారు?

**- భావనా చౌదరి**

❍ ఇటీవల అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ తొలి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అక్టోబరు 06న బాధ్యతలు స్వీకరించినది ఎవరు?

- **డాన్ కట్జ్** (ఇంతకుముందు ఈ పదవిలో భారత సంతతికి చెందిన గీతా గోపినాథ్ ఉన్నారు)

❍ అంతర్జాతీయ స్థాయిలో జరిగే అన్ని ఫార్మాట్లలో కనీసంగా 50 మ్యాచ్‌లు ఆడిన భారత తొలి ఫాస్ట్ బౌలర్‌గా రికార్డ్ సాధించింది ఎవరు?

**- జస్‌ప్రీత్ బుమ్రా**

❍ సీసియం 137 రేడియోధార్మిక కాలుష్యాన్ని తగ్గించటానికి భారత దేశం ఏ దేశానికి ప్రష్యన్ బ్లూ క్యాప్సుల్స్‌ను బహుమతిగా ఇచ్చింది?

**- ఇండోనేషియా**

❍ భారతదేశంలో మొట్టమొదట గ్రీన్ ఫీల్డ్ ప్రైవేట్ యూనివర్సిటీ హార్ట్‌ఫుల్‌నెస్ అకాడమీ ఆఫ్ రీసర్చ్ & ఇన్నోవేషన్ (హెచ్ఎఆర్ఐ) ఎక్కడ ప్రారంబమయినది?

**- తెలంగాణ, హైదరాబాద్.**

❍ ఇటీవల శాస్త్ర రామానుజన్ ప్రైజ్ 2025 ఎవరికి ప్రధానం చేసారు?

**- అలెగ్జాండర్ స్మిత్**

❍ పంటలను ఆశించే చీడపురుగుల సమస్యకు పరిష్కారం దిశగా సోలార్ లైట్ ట్రాపర్ పద్ధతిని తెలంగాణాలోని ఆచార్య జయశంకర్ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు ఆలోచించారు. అయితే దీన్ని ఎక్కడ ప్రయోగాత్మకంగా చేపట్టనున్నారు?

**- రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మామిడిపల్లిలో కొనారావుపేట మండలం**



ప్రవీణ్ కుమార్,
కంటెంట్ రైటర్

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన బుధవారం భాతర రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26వ తేదిన రాజ్యాంగ సభ చేత ఆమోదించిన సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదిన భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం భారత రాజ్యాంగం అనే అంశంపైన వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి జి.రమ్య, రెండవ బహుమతి సి.రేఖమ్మ, మూడవ బహుమతి పి.హర్షవర్ధన్, రంగా, శ్రీనివాసులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నవీన్‌పాఠీ, అధ్యాపకులు రామకృష్ణయ్య, శంకరయ్య, ఓబులేసు, మద్దిలేటి, వెంకటరమణ, మురళీమోహన్, ముస్తాక్, వెంకటేశ్వర్లు, వన్నూర్, మంజునాథ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



మోడల్ పార్లమెంట్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపిడిఒ, ఎం.ఈ.ఒలు

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** మండల కేంద్రమైన దొర్నిపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పాఠశాలలో సాధారణ ఎన్నికలను మోడల్‌గా తీసుకొని మాక్ పోలింగ్‌ను నిర్వహించి ఎస్‌పిఎల్‌ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం రాజ్యాంగ పీఠికను చదివి రాజ్యాంగ అవతరణ గావించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచణ, వృత్తలేఖనం, డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించడం జరిగింది. ఉదయం 10గంటల నుండి మోడల్ పార్లమెంట్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కె. మనోహర్ రెడ్డి, ఎంపిడిఒ సావిత్రి, ఈ.ఒ.పి.ఆర్డీ శివప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు సి.వి రమణ, సహచర ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మల్లికార్జున, రవిప్రకాష్ , విశ్వనాథ రెడ్డి, రాముడు, చెన్నయ్య, పుల్లయ్య, రహీం, మధు, మురళీ, ఇమామ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సాధనతోనే విజయాలు..బేస్‌బాల్ క్రీడా పోటీలకు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న డైరెక్టర్ షేక్షావలిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా గురురాజా విద్యాసంస్థల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 18న పీజీ కళాశాలలో క్రీడా మైదానంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ అండర్-17 బేస్‌బాల్ జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో మా పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి క్రీడాకారుడు గౌతమ్ జిల్లాస్థాయి బేస్‌బాల్ ఎంపిక పోటీల లో చక్కని ప్రతిభ కనబరిచిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని గురురాజ విద్యాసంస్థల డైరెక్టర్ తెలిపారు. ఆళ్ళగడ్డ మండలం అహోబిలం గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 27 నుంచి 29వరకు జరిగే 69వ రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ బేస్‌బాల్ పోటీలను కర్నూలు ఉమ్మడి జిల్లా జట్టు తరపున ప్రతినిధి వహిస్తున్నాడని తెలిపారు. బేస్‌బాల్ క్రీడకు తర్ఫీదు ఇచ్చిన శిక్షకుడు పుల్లయ్యను అభినందించారు.

## పంచసూత్రాలతో రైతన్నా..మీకోసం



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** వ్యవసాయంలో పంచసూత్రాల అమలు ద్వారా రైతన్నలకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ ఆలంకొండ ఎస్.కె నబీ సాహెబ్ మండల టీడీపీ అధ్యక్షులు పి.దామోదర్‌నాయుడు ,మండల టీడీపీ మాజీ అధ్యక్షులు కటారుకొండ మర్రిశ్రీరాములు తెలిపారు.మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో బుధవారం ఇంటింటికి తిరిగి రైతన్న..మీ కోసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలని సూచించారు.అలాగే మిగిలిన పంచసూత్రాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.మహేంద్ర,పోతుగల్లు సాగునీటి సంఘం అధ్యక్షులు ఈ.సోమలింగన్నగౌడు,మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మాధాపురం యూ.గురుస్వామి, బోయ బొంతిరాళ్ళ రఫి,ఆగవెలి చిన్న వెంకటేష్,శివప్రసాద్, పి.లక్ష్మీనారాయణ,చక్రపాణి, వెంకటేశ్వరనాయుడు,ఇంకా పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## కృష్ణగిరిలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి మండల పరిషత్ కార్యాలయంలో 76 భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ జి.మోహన్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆలోచన విధానాలను అలవర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో ఏపిఎం కె.మహేష్,కృష్ణగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి చిన్నలక్ష్మప్ప,ఇంకా పలువురు పాల్గొన్నారు.అనంతరం పొదుపు సంఘాల సభ్యులకు పచ్చదనం,పరిశుభ్రత పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

## గోనెగండ్ల సర్కిల్లో హసన్ బేగ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

**- అవుట్ సోర్సింగ్ కార్మికుల కారుణ్య నియామకాలు మానవతా దృక్పథంతోనే ..**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల స్థల ప్రధాత హసన్ బేగ్ విగ్రహం గోనేగండ్ల - కర్నూలు బైపాస్ రోడ్డు సర్కిల్లో ఏర్పాటు చేయాలనీ కౌన్సిలర్లు ఖాసీం బేగ్, వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్‌లు కోరారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కె యస్ రఘు అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ముందుగా అజెండా అంశాలు అన్ని ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ కార్మిక కుటుంబాలకు కారుణ్య నియామకాల విషయంలో పలు దఫాలు కౌన్సిల్ ఆమోదించిన విషయాన్ని గుర్తు చేశారు. గత పది రోజులుగా ఆయా కార్మిక కుటుంబాలు చేస్తున్న ఆందోళనను గుర్తు చేసుకుని న్యాయంచేయాలనికౌన్సిలర్లుకౌన్సిల్ ద్వారా కమీషనర్ దృష్టికి తెచ్చారు. ప్రతీ కౌన్సిల్ సమావేశంలో అజెండా అంశాలు ఆమోదిస్తున్నప్పటికీ పనులు జరుగడం లేదని వాపోయారు.



కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న సభ్యులు

**- అవుట్ సోర్సింగ్ కార్మిక కుటుంబాల కారుణ్య నియామకాలు మానవతా దృక్పథంతోనో కమీషనర్ :** -దాదాపు దశాబ్ద కాలంగా పురపాలక సంఘం లో పలు విభాగాల్లో సేవలందించి మరణించిన అవుట్ సోర్సింగ్ కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కేవలం మానవతా దృక్పథంతో నే మాత్రమే గాని ఖచ్చితత్వం కాదని, అయినా కౌన్సిల్ సభ్యుల, స్థానిక ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి చొరవ వల్ల జిల్లా కలెక్టర్ అప్రూవల్ పొందింది స్పష్టం చేశారు. జిల్లా ఇంచార్జీ మంత్ర సూచనలు ఆమోదం తరువాత ఆప్కోస్ ద్వారా నియామక ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో డీఈఈ నీరజ, శానిటరీ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కౌన్సిలర్ ఖాసీం బేగ్

## ప్లాట్ల క్రమబద్ధీకరణపై అభ్యంతరాలు ఉంటే తెలపండి

**– మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటి పరిధిలో జివో నంబర్ 134 ప్రకారం ఐదు పాట్లను క్రమబద్ధీకరిస్తున్నామని, సంబంధి ప్లాట్లకు సంబంధించిన యజమానులు ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని మున్సిపల్ కమీషనర్ రమేష్ బాబు తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో క్రమబద్దీరణ చేసే ఐదు ప్లాట్ల వివరాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ సర్వేనంబర్ 349లో 1169 ఎకరాల్లో 1.40 సెంట్లను సిద్దపల్లె రోడ్డులో, సర్వేనంబర్ 890,893-బి లో 1.10 సెంట్లను చక్రహోటల్ సమీపంలోని కెజిరోడ్డు ప్లాట్‌ను, సర్వేనంబర్ 354లో 3.65 ఎకరాలు సిద్దపల్లె రోడ్డులో, సర్వేనంబర్ 854-2లో 0.78 సెంట్లు, కెజిరోడ్డు కొండా గార్డెన్‌సమీపంలో, సర్వేనంబర్ 816-2లో 2.47 సెంట్లను ప్రభుత్వ డిగ్రీకళాశాల సమీపంలో వేసిన లేఅవుట్లను క్రమబద్దీకరించడం జరుగుతుందన్నారు. సంబంధిత ప్లాట్ల క్రమబద్ధీకరణలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న మున్సిపల్ కార్యాలయంలో తెలియజేయాలన్నారు. చట్టబద్ధంగా పైన తెలిపిన ప్లాట్లను క్రమబద్దీకరించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్లాట్ల సర్వేనంబర్లు చూపిస్తున్న మున్సిపల్ కమీషనర్ రమేష్ బాబు

## ఘనంగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పాతబస్టాండ్ నందు బుధవారం 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి జడ్పిటిసి దాదిపోగు నవీన్ మాదిగ, ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్‌మాదిగలు వేరువేరు కార్యక్రమాలలో పూలమాలలు వేసి నివాళులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి వారి కార్యక్రమాలలో మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఈ దేశానికి చట్టం అని, సామాజిక విప్లవ లక్ష్యంతో ముందున్న మొట్టమొదట సామాజి క పత్రం భారత రాజ్యాంగం అన్నారు. రాజ్యాంగం అంటే దేశాన్ని పాలించడానికి అవసరమైన నియమ, నిబంధనలు, హక్కులు, బాధ్యతలు రాజ్యాంగంలో పేర్కొని ఉంటాయన్నారు. అలాగే రాజ్యాంగం అంటే చట్టాలు ఎలా పనిచేయాలో, ఎలా రూపొందించుకోవాలో రాజ్యాంగం నేర్పిస్తుందన్నారు. అదేవిధంగా పౌరు లకు రక్షణ కల్పిస్తూ, పౌరుల హక్కులకు భంగం కలిగించకుండా కాపాడుతుందన్నారు. రాజ్యాంగం దేశానికి వెన్నెముక లాంటిదని, భారతదేశంలో ఉన్నత పదవులను, ఉన్నత స్థాయిలో ఐఏఎస్, ఐపిఎస్‌లు ఉన్నారంటే కేవలం అది రాజ్యాంగం నుంచి చూపించబడిందని, చట్టాలు అందరికి సమానంగా వర్తించేలా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నుండి కల్పించబడిందన్నారు. ఈ కార్యక్రమాలలో ఏపి ఎమ్మార్పిఎస్ జిల్లా, మండల నాయకులు టైలర్ రాముడు, ఎల్లకృష్ణ, తిరుపాలు, హనుమంతు, మద్దిలేటి, మధు, ముత్యాల దేవరాజు, నాయకంటి రాజు, ముత్యాల పెద్దన్నలు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న జడ్పిటిసి దాదిపోగు సుంకన్న

## ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** దేశ పౌరులకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా బుధవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలల్లో భారత రాజ్యాంగ నిర్మాణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జొన్నగిరి, పెండేకల్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు రమేష్, సుంకన్నలు మాట్లాడుతూ 1949 నవంబర్ 26 వ తేదీన రాజ్యాంగాన్ని ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయంతో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా గుర్తింపు వచ్చింది అన్నారు.1947 ఆగస్టు 15 న భారతదేశనికి స్వాతంత్రం వచ్చినప్పుడు రాజ్యాంగాన్ని రచించడానికి బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాలను క్షుణ్ణంగా చదివి, దేశంలోని సాంస్కృతిక, భాషల, తదితర వైవిధ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రపంచంలోనే అత్యుత్తమమైనరాజ్యాంగాన్నితయారుచేసుకున్నామని తెలిపారు.



## నల్ల చట్టాలను రద్దు చేయాలి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రైతు, కార్మిక హక్కులను హరిస్తున్న నల్ల చట్టాలను రద్దు చేయాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకర్‌రావు సూచన మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బుధవారం నగరంలోని ఆర్ఎస్ రోడ్డు సర్కిల్ నుండి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నూతన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి కార్మిక, రైతుల హక్కులు కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బతుకన్న, రాగవేందర్ రెడ్డి, రేపల్లె ప్రతాప్, మహేష్, జేమ్స్, ఆనందం, రైతులు, కార్మికులు పాల్గొన్నారు.



# రీసర్వే లోపాలు రైతులపై కత్తిగా మారాయి

**:– ప్రభుత్వ నిర్ణయాలే రాష్ట్ర ఆదాయానికి గండి**
**:– ఆర్‌వైపిఎస్ అధ్యక్షులు వివి నాయుడు**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతున్నాయని రాయలసీమ యువజన పోరాట సమితి అధ్యక్షులు(ఆర్‌వైపిఎస్) వివి నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నంద్యాల చెక్‌పోస్టు దగ్గరున్న కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో చోటు చేసుకున్న భారీ తప్పిదాలను సాకుగా చూపిస్తూ ప్రభుత్వం గత ఏడాదిన్నరగా పట్టా భూముల మ్యూటేషన్ సేవలను పూర్తిగా నిలిపివేయడం రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. రైతులు తమ భూమిని అమ్ముకోవాలన్నా, అభివృద్ధి చేయాలన్నా, రుణాలు తీసుకోవాలన్నా ప్రతి అడుగులోనూ ప్రభుత్వ విధానాలే అడ్డంకిగా మారాయన్నారు. మ్యూటేషన్ సేవలు నిలిచిపోవడం, పట్టా భూములు ప్రభుత్వ భూములుగా నమోదు కావడం, సర్వీసు ఇనాం భూములు సమస్యలుగా ఉండడం ఇలా అనేక సమస్యలున్నాయన్నారు. అలాగే భూ రికార్డులు ఆన్‌లైన్ సేవలు సులభం చేసి అందరికి అందుబాటులో ఉండేవిధంగా ఉంచాలన్నారు. ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల మూలంగా భూమి మార్కెట్ సబ్దుగా మారి రిజిస్ట్రేషన్లు పడిపోయాయన్నారు. రాయలసీమ జెఏసి నాయకులు రవికుమార్, సీమ కృష్ణలు మాట్లాడుతూ సర్వీసు ఇనాం భూములు పట్టా భూములుగా పరిగణించాలని, గత ప్రభుత్వం ముందుకుపోతే అందులో తప్పిదాలు జరిగాయని ఏడాదిన్నర పాటు అన్నీ భూ సమస్యలు పరిష్కారం కాకుండా ఆపడం హేయమైన చర్య అన్నారు. వాటిని పట్టా భూములుగా మార్చాలని డిమాండ్ చేశారు. భూ యజమానులు ఈశ్వర్ నాయక్ మాట్లాడుతూ ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభుత్వంకు నష్టం రీ సర్వే తప్పిదాలు, ముటేషన్ సేవలు ఆగిపోవడం వలన దాదాపు ఏడాదిన్నరలో రూ. 30నుండి రూ. 40వేల కోట్లు నష్టం జరిగిందన్నారు. భూముల విషయంలో సేవలు త్వరగా పరిష్కారం చేస్తే ఆదాయం కూడా ప్రభుత్వానికి పెరుగుతుందన్నారు. తక్షణమే మ్యూటేషన్ సేవలను తిరిగి ప్రారంభించకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా రైతులు, భూ యజమానులు తీవ్రమైన ఆందోళనలు చేపట్టాల్సి వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయ్, యువరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌వైపిఎస్ అధ్యక్షులు వివి నాయుడు

# రీ సర్వే సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**– రీ సర్వే పనులను ఆర్డీవోలు, తహశీల్దార్లు పర్యవేక్షించాలి**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రీ సర్వే సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామంలో రీ సర్వే సమస్యలపై జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ 2023–24 సంవత్సరం జరిగిన రీ సర్వే కార్యక్రమంలో జిల్లెల్ల గ్రామంలో కొంతమంది రైతులకు జాయింట్ ఎల్‌పిఎంలు పడ్డాయని, భూమి కొలతలలో తేడాలు, ఒకరి భూమి మరొకరికి కేటాయించడం వంటి సమస్యలు వచ్చాయన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ సర్వే పక్కాగా పకడ్బందీగా చేపట్టలన్నారు. జిల్లెల్ల గ్రామంలోని రైతుల సర్వే సమస్యలను ఒక్కొక్క రైతుతో మాట్లాడి వారి సమస్యలు విని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు అనంతరం జేసీ రీ సర్వేపై అధికారులకు పలు అంశాల గురించి చర్చించి వారికి దిశా నిర్దేశం చేశారు.



మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్

# ప్లాస్టిక్ వ్యర్థాల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి

**:– కమీషనర్ పి విశ్వనాథ్**

**కర్నూలు (కెఎంసి), మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ వ్యర్థాల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అన్నారు. బుధవారం ఆయన పారిశుద్ధ్య విభాగ సిబ్బందితో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాలు –2016ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఆదేశాలను అనుసరించి నగరంలో ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల తగ్గింపు, నిషేధిత ప్లాస్టిక్ నిర్మూలన, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తి స్థాయి అరికట్టింపుపై దశలవారి చర్యలు తీసుకోవాలని కమీషనర్ అధికారులకు దిశ నిర్దేశాలిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని కమీషనర్ తెలిపారు. ఈ కమిటీలో జెసి ( చైర్మన్), కమీషనర్ (కన్వీనర్), డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్, లేబర్ శాఖ, వెయిట్స్ అండ్ మెజర్‌మెంట్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, సిపెట్, మాన్యుఫాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారన్నారు. కమిటీ ప్రతి నెలా సమావేశమై మున్సిపల్ స్థాయి కమిటీ నివేదికలను సమీక్షించి తదనుగుణంగా అమలు చర్యలు తీసుకుంటుందని వివరించారు. ప్రజల్లో పత్యామ్నాయ వినియోగాలను ప్రోత్సహించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని కమీషనర్ ఆదేశించారు.



మాట్లాడుతున్న కమీషనర్ విశ్వనాథ్

# మహానంది క్షేత్రంలో వేస్ట్ మేనేజ్మెంట్ యంత్రం ప్రారంభం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రానికి వేస్ట్ మేనేజ్మెంట్ యంత్రాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ వారు ఉచితంగా అందజేశారు. ఆ మిషన్‌ను బుధవారం ఏపిజిబి చైర్మెన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి, ఆలయ ఈఓ శ్రీనివాస్ రెడ్డిలు ప్రారంభించారు. ముందుగా ఆలయ వేద పండితులు బ్రహ్మశ్రీ రవిశంకర్ అవధాని, హనుమంతరాయ శర్మల వేదమంత్రాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ మహానంది క్షేత్రంలో వ్యర్థ పదార్థాలను ఎరువులుగా మార్చే యంత్రాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ వారు అందించారని ఈ నిర్మాణాన్ని పూర్తిగా వారే రూ. 9 లక్షల వ్యయంతో నిర్మించి దేవస్థానానికి బహుకరించారని అన్నారు. క్షేత్ర అభివృద్ధిలో భాగంగా ఈ యంత్రాన్ని అందజేయడం క్షేత్ర అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ప్లాస్టిక్, గాజు, ఇనుము తప్ప మిగితా వ్యర్థాలను వేసి ఎరువులుగా మార్చవచ్చని అన్నారు. వీరి వెంట ఆర్ఎం వెంకటరమణ, ఏఈఓ మధు, బ్రాంచ్ మేనేజర్ హరీష్‌కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, తదితర బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మహానంది క్షేత్రంలో పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి స్వాగతం పలికారు. పూజలు అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాన్ని అందించి జ్ఞాపికతో సత్కరించారు.



వేస్ట్ మేనేజ్మెంట్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మెన్, ఈఓ

# విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖీ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మాటామంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన 'మాక్ అసెంబ్లీ'కి ఎంపికైన ప్రతిభావంతులైన విద్యార్థులతో ఆమె ప్రత్యేకంగా సంభాషించారు. రాజ్యాంగం పట్ల విద్యార్థులకు ఉన్న అవగాహన, ప్రజాస్వామ్య వ్యవస్థను ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై కలెక్టర్ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి ప్రతిభ తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుతున్న పాఠశాలల్లోని మౌలిక వసతులు, ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠ్యాంశాల బోధన తీరుపై చర్చించారు. ముఖ్యంగా 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు అవలంభించాల్సిన పద్ధతులు, ప్రణాళికలను కలెక్టర్ వివరించారు. కలెక్టర్ ముఖాముఖీలో పాల్గొన్న విద్యార్థులు ధైర్యంగా, స్పష్టంగా సమాధానాలు చెప్పి తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం విద్యార్థులను అభినందిస్తూ కలెక్టర్ వారికి మెమొంటోలు, ప్రతిభా పత్రాలు(సర్టిఫికేట్లను) అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ శామ్యూల్ పాల్ పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రతిభ సర్టిఫికేట్లు ప్రధానం చేసిన కలెక్టర్ డా.ఏ సిరి

# కొనసాగుతున్న లీగల్ మెట్రాలజీ తనిఖీలు

**:– గడువు దాటిన తూకపు యంత్రంపై కేసు నమోదు**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో తూకాల యంత్రాలపై లీగల్ మెట్రోలజీ శాఖ వారు రోజువారి తనిఖీలు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా యం శ్రీరాముడు, అసిస్టెంట్ కంట్రోలర్ ఎస్ఎండి గౌస్, ఇన్‌స్పెక్టర్, కర్నూలు, గోనెగండ్ల, ఎమ్మిగనూరు మండలాలల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ధాన్యం, మొక్కజొన్న, పత్తి వ్యాపారస్తుల కొనుగోలు కేంద్రాలలో వారు ఉపయోగిస్తున్న తూకాల యంత్రాలు సరిగా నిర్వహించడం లేదని గోనెగండ్ల మండలంలో ధాన్యము కొనుగోలు చేయు ఓ కమీషన్ ఏజెంట్ ఉపయోగిస్తున్న తూకపు యంత్రం వెరిఫికేషన్/స్టాంపింగ్ గడువు దాటినవని అధికారులు గుర్తించారు. దీనిపై లీగల్ మెట్రాలజీ చట్టం 2009లోని సెక్షన్ 8/25 ప్రకారం 1కేసు నమోదు చేయడం జరిగింది. వ్యాపారులందరు తప్పక వారు వాడే తూకపు యంత్రాలను లీగల్ మెట్రాలజీ శాఖ వారిచే సరిచూచి ముద్ర వేయించుకోవాలన్నారు. అనంతరం లీగల్ మెట్రాలజీ శాఖ వారిచే జారీ చేయబడ్డ వెరిఫికేషన్ సర్టిఫికేట్‌ను తమ వ్యాపార సముదాయంలో తప్పక ప్రదర్శించాలని అలా చేయని వ్యాపారస్తులపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. వ్యవసాయదారులు, వ్యాపారులు ఎలాంటి అనుమానాలు లేకుండా నిష్పక్షపాతంగా వాణిజ్యం జరిగేలా భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని లీగల్ మెట్రాలజీ అధికారులు తెలిపారు.



యంత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

## వరకట్న నిర్మూలనకు అందరూ కృషి చేయాలి..జడ్జి ప్రతిమ

**బనగానపల్లె,మేజర్,న్యూస్:** దేశాన్ని పట్టీపీడిస్తున్న సమస్యల్లో వరకట్న సమస్య కూడా ఒకటని బనగానపల్లె జూనియర్ సివిల్‌జడ్జి ప్రతిమ అన్నారు. గురువారంనాడు బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు వరకట్న నిర్మూలన మరియు లాడే సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జూనియర్ సివిల్‌కోర్టు జడ్జి ప్రతిమ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చట్టాలను రూపొందించాలని వాటి రూపకల్పన మేరకే మన నడుచుకుంటున్నామని అన్నారు. రాజ్యాంగం హక్కులతోపాటు బాధ్యతలను కూడా కల్పించిందని ప్రాథమిక హక్కులను వినియోగించుకొని వాటితోపాటు బాధ్యతలు కూడా సక్రమంగా నిర్వహించాలన్నారు. నేటి యువత వరకట్న నిర్మూలనకు కృషిచేయాలని ప్రస్తుతం వరకట్న సమస్య ఇరువర్గాల ప్రజలను పట్టిపీడిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లలిత, అధ్యాపకులు మహమ్మద్ గౌస్, మహిళా ఎస్.ఐ కల్పన, న్యాయవాదులు ఆజాం హుసేన్, రఘురామిరెడ్డి, అఖిల్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జడ్జి పద్మ

# కుష్టు వ్యాధి నిర్మూలనకు సహకరించాలి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని మాయలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాబర్ట్ కెనడీ అన్నారు. బుధవారం కోవెలకుంట్లలోని పలు కాలనీలలో మెడికల్ మొబైల్ యూనిట్ సేవలో భాగంగా చర్మంపై అనుమానిత మచ్చలు, పొడలు ఉన్న 10 మందిని పరీక్షించారు. వారిలో ఎవరికి కుష్టు వ్యాధి లక్షణాలు లేవని నిర్ధారించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామాల్లో ఆశా కార్యకర్తలు కుష్టు వ్యాధి నిర్మూలన కోసం ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు ఇంటింటి సర్వే చేస్తున్నారని ప్రజలు స్పర్శ లేని మచ్చలు, బుడిపెలు, కాళ్లు, చేతులలో తిమ్మిర్లు, దీర్ఘకాలిక మానని గాయాలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎవరికైనా కుష్టు వ్యాధి లక్షణాలు ఉంటే వారికి ఇంటి వద్దే ఉచిత వైద్యంను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మి, సూపర్‌వైజర్ మునిస్వామి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.